లచ్చిరాంనాయక్ విగ్రహావిష్కరణ


లచ్చిరాంనాయక్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ఆగస్టు 28 :అనుముల మండలం వీర్లగడ్డతండాలో దేవావత్ లచ్చిరాంనాయక్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ కోటిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ గా విధులు నిర్వహిస్తూ లచ్చిరాంనాయక్ గతేడాది గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గ్రామంలో ఏర్పాటు చేసిన లచ్చిరాంనాయక్ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబురావునాయక్, అల్లి పెద్దిరాజు, సంధ్యారాము, మనాది పురుషోత్తం, వడ్డె సతీశ్ రెడ్డి, గ్రామస్తులు నాగేందర్నాయక్, సర్దార్ నాయక్ తదితరులున్నారు.

ప్రణాళికతో చదివితేనే ఉజ్వల భవిష్యత్

● ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్అల్వాల రవి

మాట్లాడుతున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి

రామగిరి, ఆగస్టు 28 : ఇంజినీరింగ్ విద్యలో చేరిన విద్యార్థులు ప్రథమ సంవత్సరం నుంచే ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి సూచించారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆప్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 2024-25లో సంవత్సరంలో చేరిన విద్యార్థులు బుధవారం వర్సిటీలో ఓరియేంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశి ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలోని కోర్సులు, వసతులు, విద్యావిధానం పై అవగాహన కల్పించారు. ఉన్న వనరులను ఉపయోగించుకుని అధ్యాపకులు చేసే సూచనలు పాటించాలని విద్యార్థులకు తెలిపారు. విశ్వవ్యాప్తంగా ఇంజినీరింగ్ సేవల్లో భారతీయులుండటం చాల సంతోషంగా ఉందన్నారు. వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.సుధారాణి మాట్లాడుతూ కోర్సు విధానం, ఎలా చదువాలి అనే అంశాలను వివరించి స్ఫూర్తి నింపారు. అనంతరం బ్రాంచీ వారీగా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంజీయూ ప్లేస్‌మెంట్ అధికారి వై.ప్రశాంతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి, అధ్యాపకులు ఎన్.అశ్విని పాల్గొన్నారు.

విద్యార్థినులు సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలి : సీఐ కరుణాకర్

అవగాహన కల్పిస్తున్న సీఐ కరుణాకర్

మిర్యాలగూడ, ఆగస్టు 28 : విద్యార్థినులు సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ సూచించారు. స్థానిక కేఎల్ఎం జూనియర్ కళాశాలలో బుధవారం షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలు ఇబ్బందులకు గురి అయినట్లయితే వెంటనే షీటీమ్‌కు లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వీటి వల్ల వారి భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. షీటీమ్ ఏఎస్ఐలు భిక్షం, సబిత తదితరులు ఉన్నారు.

గంజాయిని నిర్మూలిద్దాం :ఎస్ఐ

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 28 : డ్రగ్స్, గంజాయి నిర్మూలించి సమజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఐ రమేశ్, ప్రిన్సిపాల్ మల్లయ్య అన్నారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా దొంతినేని వెంకట నర్సమ్మ ప్రభుత్వం జూనియర్ బాలుర కళాశాలలో బుధవారం దేవరకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ త్రీ ఆధ్వర్యంలో యాంటీ డగ్స్ ప్రోగ్రాంలో డ్రగ్స్, గం జాయి నిర్మూలన పైన అవగాహన ర్యాలీ నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ కొందరు దురదృష్టవశాత్తు మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి వారి జీవితాలను సర్వం కోల్పోతున్నారన్నారు. జయప్రకాశ్, అధ్యాపకులు పాలొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

రామగిరి, ఆగస్టు 28: కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలో ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు లొడంగి శ్రావణ్‌కుమార్, బలూగూరి నర్సింహ, ఆర్.అంజయ్యచారి, నలపరాజు రామలింగయ్య పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని ఎంజీయూ కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన

ఎంజీయూలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు అధ్యాపకులు

రామగిరి, ఆగస్టు 28: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో పనిచేసున్న కాంట్రాక్టు అధ్యాపకులు తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూనివర్సిటీలో ధర్నా చేశారు. దశాబ్దకాలంగా కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్నామని, రెగ్యులర్ చేయడానికి తమకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. నిరసనలో వర్సిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
Flat No. 301, SAI SRI TOWERS
OPP : Anjali School, Nirmala Hospital Road, SURYAPET
Contact: 9848163659.
NLG

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | తుంగతుర్తి : 9182777638

ఆడపిల్లను కన్న తల్లిదండ్రులు అదృష్టవంతులు

● కలెక్టర్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పసిపాపను ఎత్తుకొని పలుకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 28 : త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన రూపాని నాగమ్మ కుమార్తె మమతకు రెండో కాన్పులో ఆడబిడ్డకు జన్మనించింది. దాంతో నాగమ్మ ఆస్పత్రిలో దిగాలుగా కూర్చొని బాధపడుతున్నది. అదే సమయంలో ఏరియా ఆస్పత్రి తనిఖీకి వచ్చిన కలెక్టర్ నారాయణరెడ్డి ఆమెను మందలించారు. స్పందించిన నాగమ్మ తన కూతురు మమతకు గతంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిందని, ఇప్పుడు రెండోకాన్పులో కూడా ఆడబిడ్డ పుట్టిందని బాధగా ఉందని కలెక్టర్‌కు తెలిపింది. దాంతో కలెక్టర్ తనకు కూడా ఇద్దరు ఆడపిల్లలే ఉన్నారని, ఆడపిల్లలు ఉన్నందున తనకు గర్వంగా ఉన్నదని అన్నారు. భవిష్యత్‌లో ఆడపిల్లలు దొరకడం కష్టంగా మారుతుందన్నారు. ఇప్పుడు జన్మించిన ఆడపిల్ల పెరిగి పెద్ద అయ్యేసరికి వారి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఆడపిల్లలు జన్మించిందని చింతించ వద్దని సూచిం చారు. కలెక్టర్ మాటలతో నాగమ్మ సంతోషించి సార్ మీరు చెప్పినట్లుగా వింటామన్నారు.

నల్లగొండ మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా సైదులు

నీలగిరి /మిర్యాలగూడ ఆగస్టు 28 : నల్లగొండ మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేస్తున్న కరుణాకర్‌ను మిర్యాలగూడ వన్ టౌన్ సీఐగా బదిలీ చేస్తూ ఎస్పీ శరత్‌చంద్రపవార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలగూడ వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న సుధాకర్‌పై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయనను హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. కరుణాకర్ స్థానంలో హైదరాబాద్‌లో పనిచేస్తున్న సైదులు బుధవారం సాయంత్రం బాధ్యతల స్వీకరించారు అలాగే మిర్యాలగూడ వన్ టౌన్ సీఐగా కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు.

2 నుంచి డీ-40 కాల్వ ద్వారా నీటి విడుదల

మాడ్గులపల్లి, ఆగస్టు 28: వచ్చే నెల 2 నుంచి 8 వరకు డీ-40 కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ ఏఈ శివ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నీటి విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారం రోజుల పాటు కాల్వ ద్వారా నీటిని అందిస్తున్నందున రైతులు ఆధైర్యపడ వద్దని అన్నారు. రైతులు నీటిని వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

300 మందికి వైద్య పరీక్షలు

నకిరేకల్, ఆగస్టు 28: ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో తెలుగు బాపిస్టు చర్చి ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తపరీక్షలు, ఎక్స్‌రే, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి 300 మంది రోగులకు మందులు అందజేసినట్లు మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ జంగ జయరాజు తెలిపారు. ఈ శిబిరంలో బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేవ జీవప్రకాశం బల్లెం, వైద్యులు వాసవీ, భరత్, స్వరూప్, శ్రీధర్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నల్లగొండ సిటీ, ఆగస్టు 28 : కనగల్ మండలం చిన్నమాదారం ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి బుధవారం బాలసాహిత్య పుస్తకాలను అందజేసినట్లు హెచ్ఎం పద్మ తెలిపారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డి రాసిన బహుమతి, బంతిపూలు వంటి పుస్తకాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎజాజ్, హిందురాణి, స్వర్ణలత,మధు, సరిత, విజయశ్రీ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

చిట్యాల, ఆగస్టు 28 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తాసీల్దార్‌విజయకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఎలక్ట్రిషన్స్‌కు శిక్షణ కోసం 1000 గజాల స్థలాన్ని కేటాయించాలని, లేబర్ బోర్డు నుంచి వచ్చే బెనిఫిట్స్‌ను రూ. 50 వేలకు పెంచాలని, యాక్సిడెంట్ పాలసీ మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో టీపీఈటీఎఫ్ మండలాధ్యక్షుడు బరాల స్వామి, రాష్ట్ర సలహాదారు కమ్మంపాటి నర్సింహ, మండల గౌరవ అధ్యక్షులు బెల్లి యాదయ్య, గౌరవ సలహాదారు తాడూరి చంద్రం, ఉపాధ్యక్షుడు కడారి వెంకన్న, జడల మహేశ్, వైరాల రాహుల్, కొసనం శేఖర్, చింత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత విడుదలపై హర్షం

స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

మర్రిగూడ,ఆగస్టు 28 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. మండలకేంద్రంలోబుధవారం పటాకులు కాల్చారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపిం చుకొని స్థానికులకు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, సీనియర్ నాయకుడు చారి,నాయకులు మాదపత్తయ్య,కోన్‌రెడ్డి ప్రకాశ్,కొండాపురం నరేశ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

మర్రిగూడ : ఎమ్మెల్సీ కవిత జైలు నుంచి విడుదలై హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా ఆమెకు స్వాగతం పలికేందుకు మండలంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలి వెళ్లారు. వీరిలో మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సీనియర్ నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ, రామిడి మహిపాల్ రెడ్డి ఉన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మర్రిగూడ నాయకులు

పదో తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి : డీఈఓ

విద్యార్థులను ప్రశ్నిస్తున్న డీఈఓ భిక్షపతి

చిట్యాల, ఆగస్టు 28 : పదో తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతులకు వెళ్లి ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, విద్యార్థులకు ఎంత వరకు అర్థం అవుతుందనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా గడిపి వారికి ఏ మేరకు అర్థం అవుతుందనే విషయాన్ని పరిశీలించి, వారికి ఉపాధ్యాయులు బోధించిన పాఠం నుంచి ప్రశ్నలు అడిగారు. వారికి ఇంకా మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి : వీహెచ్‌పీఎస్

మిర్యాలగూడ, ఆగస్టు 28 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కన్వీనర్ పోలగాని వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో సంఘం సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ అందించాలన్నారు. కార్యక్రమంలో మేకల నాగరాజు, చైతన్యారెడ్డి, దర్శనం సైదులు, పాల్వాయి సుధాకర్, తాళ్లపల్లి సురేశ్, నీలకంఠ, గిరిచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

చిట్యాల, ఆగస్టు 28 : జాతీయ స్పోర్ట్స్ డే ను పురస్కరించుకొని చిట్యాల జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, చెస్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు బోర్ మోటార్ అందజేత

మునుగోడు,ఆగస్టు 28 : మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలకు కస్తూరి ఫౌండేషన్ చరణ్ సహకారంతో బోర్ మోటర్‌ను ఫౌండేషన్ సభ్యుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి ద్వారా బుధవారం పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు కస్తూరి పౌండషన్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వే ప్రారంభం

మునుగోడు : చౌల్లేడులో యాప్‌లో రైతుల వివరాలు అప్‌లోడ్ చేస్తున్న ఏఓ పద్మజ

నకిరేకల్, ఆగస్టు 28 : మండలంలో 1,450 మంది రుణమాఫీ కాని రైతు కుటుంబాల నిర్ధారణ చేయాల్సి ఉందని, అందుకు రైతులు, వారి కుటుంబ సభ్యులు సహకరించాలని ఏఓమహ్మద్ జానిమియా కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట రుణమాఫీలో భాగంగా బుధవారం తాటికల్‌లో కుటుంబ నిర్ధారణ కోసం రైతు కుటుంబాల వివరాలను యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ తాటికల్‌లో 16 మంది రైతులు, వారి కుటుంబ సభ్యుల వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ హిదయ్‌తుల్లా, బీటీఎం విక్రమ్, రైతులు పాల్గొన్నారు.

నల్లగొండలో 42 మంది రైతుల వివరాలు నమోదు

నల్లగొండ రూరల్ : మండలంలోని అప్పాజీపేట గ్రామ రైతు వేదికలో ఏఓ శ్రీనివాస్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 4,299 మంది రైతు కుటుంబ సభ్యుల వివరాలు నిర్ధారణ చేయాల్సి ఉందని తెలిపారు. అప్పాజీపేటలో కెనార బ్యాంక్ పరిధిలో 103 మంది కుటుతంబ సభ్యుల వివరాలు నిర్ధారణ చేయాల్సి ఉండగా 42 మంది రైతు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

మునుగోడులో 18మంది

మునుగోడు : మండలంలోని చౌల్లేడు గ్రామంలో రుణమాఫీ కాని 60 మంది రైతుల వివరాలు నిర్ధారణ చేయాల్సి ఉండగా బుధవారం 18 మంది రైతుల వివరాలు యాప్‌లో నమోదు చేసినట్లు ఏఓ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు అందుబాటులో ఉండి రుణమాఫీ సంబంధించిన వివరాలను అధికారులకు అందజేయాలని కోరారు.

మిర్యాలగూడ : మండలంలోని తుంగపాడు గ్రామంలో ఏఎ సైదానాయక్ రుణమాఫీకి సంబంధించి రైతు కుటుంబసభ్యుల వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో షఫి, హిమబిందు, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, లింగయ్య పాల్గొన్నారు.

'గ్రామీణ పేదలకు వైద్యసేవలు అందించడం అభినందనీయం'

దేవరకొండరూరల్, ఆగస్టు 28 : గ్రామీణ పేదలకు ఉచితంగా వైద్యసేవలు అం దించడం అభినందనీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంకూరి నర్సింహ సహకారంతో తూర్పుపల్లిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామా ల్లో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో శిబిరం పేదలకు ఉపయోగ పడు తుందన్నారు. శిబిరంలో దాదా పుగా 200 మందికి పైగా వైద్యచికిత్స తీ సుకున్నట్లు ఆయన తెలిపారు క్లబ్ అధ్య క్షుడు సత్యనారాయణ, అంజయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ చోరీ

తిప్పర్తి, ఆగస్టు 28 : మండలంలోని సిలార్‌మీయాగూడెం గ్రామ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హుండీ చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హుండీ జూన్ 2న చోరీ జరుగగా ఆలస్యంగా గుర్తించిన ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి బుధవారం తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హుండీలో సుమారు రూ. 10వేలు చోరీకి గురైనట్లు తెలిపారు.

గ్రామదేవతలను పూజించడం సంప్రదాయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : గాయపడిన మహిళను తన వాహనంలోకి ఎక్కిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, ఆగస్టు 28 : గ్రామదేవతలను పూజించడం మన సంప్రదాయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పరడ గ్రామంలో నిర్మించనున్న కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, పుట్ట నర్సింహరెడ్డి, పెద్ది సుక్కయ్య, బద్దం శ్రీనివాస్, పెద్ది యాదగిరి, బద్దం రాములు, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లి శివారులో బుధవారం బైక్ అదుపు తప్పి కింద పడడంతో బైక్ ప్రయాణిస్తున్న మహిళ తీవ్రంగా గాయపడింది. అదే సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న ఎమ్మెల్యే వీరేశం ప్రమాదాన్ని చూసి తన వాహనాన్ని ఆపాడు. మహిళను వాహనంలోకి ఎక్కించుకొని స్థానికంగా ఉన్న దవాఖానకు తీసుకెళ్లి వైద్యం అందించారు. మహిళకు పెద్దగా ప్రమాదం లేదని ఎమ్మెల్యేకు వైద్యులు చెప్పడంతో ఆయన తిరిగి వెళ్లిపోయారు.

ఉచిత అన్నదానం ప్రారంభం

నార్కట్‌పల్లి : మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు పేదల ఆకలి తీర్చేందుకు ప్రతిరోజు 100 మందికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకును అభినందించారు. కార్యక్రమంలో దూది మెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, బత్తుల ఊషయ్య, వడ్డె భూపాల్, జెర్రిపోతుల భరత్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ చైతన్య దీపిక గద్దర్

● రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి

బొడ్రాయి బజార్, ఆగస్టు 28 : ప్రజా ఉద్యమాలకు చైతన్య దీపికై వెలుగొందిన ఘనత ప్రజా యుద్ధనౌక గద్దర్‌దేనని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం నంచి సభా స్థలి వరకు కోలాటాలు, డప్పు చప్పుళ్లు, కళాకారుల ఆట పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర యువ పురస్కార అవార్డు గ్రహీత పసునూరి రవీందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, వంగపల్లి ఉష, ఉపేందర్, నాగేందర్‌నాయక్, కట్ల మురళి, పుష్ప, ముత్తయ్య, షేక్ రషీద్, తేలు విజయ, గుద్దేటి చిన వెంకన్న, బాలస్వామి పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేస్తే పీడీ యాక్ట్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, ఆగస్టు 28 : గంజాయి కేసుల్లో ఉన్న వారిపై హిస్టరీ షీట్స్ నమోదు చేయాలని, అదే పనిగా నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నెలవారి సమీక్షలో ఎస్పీ హాజరై మాట్ల